

# మనం

## నల్లగొండ

సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

బుధవారం | 25 | అక్టోబర్ | 2023 | పేజీలు: 6


## శిలాఫలకాన్ని ధ్వంసం చేసిన గుర్తు తెలియని వ్యక్తులు



**తుంగతుర్తి, అక్టోబర్24(మనం న్యూస్):** ఈనెల తొమ్మిదవ తేదిన మండల పరిధిలోని తూర్పుగూడెం గ్రామంలో స్థానిక శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిశోర్‌కుమార్ పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈమేరకు మహిళలు బతుకమ్మ ఘాట్ మెట్లు ఏర్పరిచేందుకు శిలాఫలకాన్ని ఏర్పాటు చేశారు. దీంతో బతుకమ్మ ఘాటు కోసం నాలుగు లక్షల ముప్పది వేల రూపాయాలతో బతుకమ్మ ఘాటును నిర్మించనున్నట్లు ఆయన తెలిపారు. దీంతో సోమవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు శిలాఫలకాన్ని ధ్వంసం చేశారు. ఈమేరకు పోలీసులకు గ్రామస్తులు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. గ్రామంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి తట్టుకోలేక ఈచర్యకు వారు పాల్పిడినట్లు తెలిపారు.

## నాగారంలో ఇసుక మాఫియాకు

# అడ్డు కట్టా పడేది ఎప్పుడు ?

- కాసులు కురిపిస్తున్న ఇసుక మాఫియా
- ముడుపులు తీసుకొని ముకీగా వ్యవహరిస్తున్న నాయకులు
- చోద్యం చూస్తున్న రెవెన్యూ, పోలీస్ అధికారులు




**నాగారం, అక్టోబర్24(మనం న్యూస్):** నాగారం మండల పరిధిలోని పేరబోయినగూడెం, వర్ధమానుకోట తదితర గ్రామాలలో సహజ వనరులైన ఇసుక గ్రామంలోని చోటా నాయకుల నుండి బడానాయకుల వరకు కాసుల వర్షాన్ని కురిపిస్తుందని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇసుకను నిత్యం వందలాది లారీలలో తరలిస్తున్న సంబంధిత రెవెన్యూ, పోలీస్ అధికారులు కూడా ఇసుక కాంట్రాక్టర్‌కు అమ్ముడుపోయి చోద్యం చూస్తు కూర్చున్నారని పరిమితులకు మించి ఇసుకను తోడేస్తూ లారీలలో తోడుకెళ్తు పట్నంలో అమ్ముకొని కాంట్రాక్టర్లు సొమ్ము చేసుకుంటున్నారని రైతులు మాత్రం నష్టపోతున్నారని పలువురు బహిరంగగానే మాట్లాడుకోవడం మండలంలో నేడు చర్చనీయాంశంగా మారింది. ఓపక్క ఎన్నికలు సమీపిస్తున్న కూడా ఇసుక మాఫియాని ప్రభుత్వ యాంత్రాంగం అరికట్టడంలో విఫలం అయిందని ప్రతిపక్ష నాయకులు బాహాటంగా విమర్శిస్తున్నారు. చర్యలు తీసుకోవాల్సిన అధికారులే చేతులెత్తేసి తమకేమీ పట్టదు అన్నట్లుగా పోలీసులు, రెవెన్యూ అధికారులు వ్యవహరిస్తున్నారని పలువురు చెప్పుకొచ్చారు.

## తెలంగాణలో కాంగ్రెస్ సునామి సృష్టిస్తుంది

- హుజూర్‌నగర్‌లో 50వేల మెజార్టీతో గెలుస్తా
- ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి
- హుజూర్‌నగర్‌లో బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లో చేరుతున్న ముఖ్యనాయకులు



**హుజూర్‌నగర్,అక్టోబర్24,మనంన్యూస్:** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ 70స్థానాలకు పైగా గెలిచి సునామి సృష్టించి అధికారంల్ౕకి వస్తుందని ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. హుజూర్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని మండలలాలో ముఖ్యప్రజాప్రతినిధులు, పార్టీ అధ్యక్షులు, ఎంపిటీసీలు, వార్డుమెంబర్లు, సోసైటి డైరెక్టర్లు, మార్కెట్ కమిటీచైర్మన్లు బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్‌లో చేరుతున్నారు. తాజాగా హుజూర్‌నగర్ మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్,మార్కెట్‌కమిటీ చైర్మన్ దొంతగాని లక్ష్మమ్మ, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, వేపలసింగారం ఎంపీటీసీ ముడెం గోపిరెడ్డి, లింగగిరి ఎంపీటీసీ వల్లబనేని విజయలక్ష్మీలు వారి అనుచరుల తో కలిసి ఎంపీ ఉత్తమ్‌కువమార్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ లో చేరారు. పార్టీలో చేరిన వారికి ఎంపీ ఉత్తమ్‌కుమార్ రెడ్డి కండువాలు కప్పిన మిగతా 2లో...

# బాబోయ్ కుక్కలు

- మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలో పదిమందికి కుక్కలు కలవడంతో ఆస్పత్రి పాలైన బాధితులు
- మున్సిపాలిటీ ప్రజలు కుక్కల బెడద నుంచి కోతల బెడద నుంచి రక్షించాలని పలుమార్లు మున్సిపల్ అధికారులను కోరిన స్పందించని మున్సిపల్ అధికారులు



2లో

## వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వం

- ఆదరించి గెలిపించండి...
- అభివృద్ధి చేసి చూపిస్తా...
- సంగెం గ్రామంలో గడపగడప కార్యక్రమంలో కుంభం అనిల్ కుమార్ రెడ్డి

5లో

## కుమారుడుతో కలిసిభర్తను హత్య చేసిన భార్య

3లో

## కాంగ్రెస్ పార్టీ మునుగోడు సీటు సీపీఐకు కేటాయించాలి

- లేనిచో మునుగోడులో సీపీఐ పోటీకీ ఏకగ్రీవంగా తీర్మానం

2లో

# ఘనంగా దసరా పండుగ వేడుకలు

- చెడుపై మంచిని సాధించడమే విజయదశమి విశిష్టత.
- జమ్మి చెట్టుకు పూజలు చేస్తున్న పట్టణ ప్రజలు





**నల్గొండు అక్టోబర్ 24(మనం ప్రతినిధి)** నల్గొండ నియోజకవర్గం వ్యాప్తంగా దసరా పండుగ వేడుకను సోమవారం ప్రజలు ప్రతి ఇంట భక్తిశ్రద్ధలతో జరుపుకొని దుర్గామాతను పూజించారు. ఈ సందర్భంగా పట్టణంలోని వివేకానంద నగర్ రామగిరి లోని రామాలయం పానగల రోడ్డు లో శ్రీరామ నగర్ కాలనీలో తోపాటు పలు కాలనీలో విజయదశమి సందర్భంగా జమ్మి చెట్టు ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పాలపిట్ట ను దర్శించుకున్నారు. పలువురు మాట్లాడుతూ చెడుపై మంచిని సాధించడమే విజయదశమి విశిష్టత అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మున్సిపల్ ఫ్లోర్ లీడర్, పార్లమెంట్ అధ్యక్షులు బండారు ప్రసాద్, మొరిశెట్టి నాగేశ్వరావు, చర్లపల్లి గణేష్, పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బిజేపి నుండి బీఆర్ఎస్‌లో చేరికలు



**సంస్థాన్ నారాయణపురం,అక్టోబర్ 24, మనం న్యూస్ :** మండల కేంద్రానికి చెందిన బిజేపి సినియర్ నాయకులు, నల్గోండ జిల్లా బిజేపి మాజి ఎగ్జిక్యూటీవ్ మెంబర్ రాసాల వెంకటేశం మంగళవారం మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి సమాక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ మునుగోడు నియోజక వర్గం అభివృద్ధి జరగాలంటే బిఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమని ఇప్పటి వరకు జరిగిన అభివృది బిఆర్ఎస్ ప్రభుత్వంలోనే జరిగిందని వాటిని చూసే బీఆర్ఎస్ పార్టీలోకి బారిగా చేరుతునారన్నారు.రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గెలుపుకోసం ప్రతి కార్యక్ర పని చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మెన్ జక్కిడి జంగారెడ్డి, బిఆర్ఎస్ నాయకులు ఇంద్రసేనారెడ్డి, చిత్రసేనారెడ్డి, రైతు సంఘం అధ్యక్షులు జక్కిడి యాదిరెడ్డి, గ్రామ శాఖ అద్యక్షులు లారీ బిక్షం, కార్యదర్శి ఎడ్ల సత్తయ్య, పిఎసిఎస్ డైరెక్టర్ బొడ్డుపల్లి గాలయ్య, మహిళ విభాగం ఉపాధ్యాక్షురాలు చింతకింది ఉష, కొండూరు ముత్యాలు, బొడ్డుపల్లి బిక్షమయ్య, బకారం వెంకటేశం, ఉప్పల అంజయ్య, బకారం వెంకటేశం, ఉప్పల అంజయ్య, సంద శ్రీకాంత్, దుర్గం జంగయ్య, రాసాల అంజనేయులు, సింగం కృష్ణ, తదితరులు పాల్గోన్నారు.

## శ్రీ మహిషాసురమర్ధినిదేవి అలంకరణలో అమ్మవారు



**హుజూర్ నగర్, అక్టోబర్24, మనంన్యూస్:** దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పట్టణంలోని కనకదుర్గ దేవాలంయలో సోమవారం అమ్మవారిని శ్రీ మహిషాసురమర్ధినిదేవిగా అలంకరించి అమ్మవారికి పంచామృతాలతో అభిషేకాలు, ప్రత్యేక పూజలు, కుంకుమార్చన పూజలు నిర్వహించారు. ప్రధాన అర్చకులు నరగిరినాథుని రంగబట్టాచార్యలు ఆధ్వర్యంలో నిర్వహించిన పూజల్లో అన్నమయ్య భజన మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన గాన లహరి భక్తులను అలరించింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు బాచిమంచి కొండయ్య- అనంతలక్ష్మీ దంపతులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు. సరస్వతి దేవాలయంలో... పట్టణంలోని టీచర్స్ కాలనీలో వేంచేసి ఉన్న జ్ఞానసరస్వతి దేవాలయంలో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పంచామతాలతో అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పొట్టుముత్తు సోమలక్ష్మి దయనంద్, భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా దసరా పండుగ



**తిరుమలగిరి, అక్టోబర్24(మనం న్యూస్):** మండలంలోని వివిధ గ్రామాలలో దసరా పండుగను సోమవారం ఘనంగా జరుపుకున్నారు. డప్పు చప్పులతో గ్రామ పెద్దలు గ్రామ పంచాయతీ వద్దకు వెళ్లి ఆతర్వాత జమ్మి చెట్టు వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఆనంతరం ఒకరికి ఒకరు దసరా పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

# తెలంగాణలో కాంగ్రెస్ సునామి సృష్టిస్తుంది

(మొదటి పేజి తరువాయి)

అనంతరం మాట్లాడుతూ.... నవంబర్ 30న జరగనున్న 5రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ భారీ మెజార్టీతో గెలుస్తుందని తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ గెలుపుని రాహుల్‌గాంధీకి కానుకగా ఇస్తామన్నారు. హుజూర్‌నగర్ నియోజకవర్గంలో 50వే ల మెజార్టీతో గెలుస్తానని కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి సుముచిత స్థానం కల్పిస్తానని ముఖ్యనాయకులు, కార్యకర్తలు కొత్తగా వచ్చిన వారిని కలుపుకుని కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. హుజూర్‌నగర్ నియోజకవర్గం అవినీతి అక్రమాలకు అడ్డగా మారిందని తన హయాంలో జరిగిన అభివృద్దే తప్ప బీఆర్ఎస్ పాలనలో జరిగింది ఏమి లేదన్నారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియమ్మ, రాహుల్‌గాంధీల



నాయకత్వంలో కేంద్రంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని మ్యానిఫెస్టోలో చెప్పిన విధంగా 6గ్యారెంటి స్కీంలు అధికారంలో వచ్చిన మొదటి నెలలోనే అమలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షులు అరుణ్‌కుమార్‌దేశ్‌ముఖ్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు చెక్కర వీరారెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తన్నీరు మల్లిఖార్జున్, మున్సిపల్ చైర్మన్ గెల్లి అర్చనరవి, సాముల శివారెడ్డి, ఎండీ. నిజాముద్దిన్, ఈడుగంటి సుబ్బారావు, దొంగరి వెంకటేశ్వర్లు, కుందూరు శ్రీనివాస్‌రెడ్డి,రెక్కల ఆదినారాయణరెడ్డి, గల్లా వెంకటేశ్వర్లు, ఎస్‌కే. సైదా, కౌన్సిలర్లు కస్తాల శ్రావన్‌కుమార్, కోతి సంపత్‌రెడ్డి, వేముల వరలక్ష్మీనాగరాజు, వెలిదండ సరితవీరారెడ్డి, కారెంగుల విజయవెంకటేశ్వర్లు, అమరబోయిన సతీష్, వీర్లపాటి గాయత్రిభాస్కర్, యడ్ల విజయ్, కడియాల రామకృష్ణ, కోలపూడి యోహాన్, కుక్కడపు మహేష్, ఎస్‌కే. సైదా తదితరులు పాల్గొన్నారు.

## కుమారుడుతో కలిసిభర్తను హత్య చేసిన భార్య



**తుంగతుర్తి, అక్టోబర్24 (మనం న్యూస్):** అస్తి అప్పుల విషయంలో భర్తతో గొడవపడి కుమారుడితో కలిసి భార్య భర్తను అతి కారితాకం గా హత్య చేసిన సంఘటన మండల పరిధిలోని రామన్న గూడెం తండ గ్రామ పంచాయతీ లో సోమవారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసులు తెల్పిన వివరాల ప్రకారం..... తండాకు చెందిన భూక్యా హర్జ తండ్రి గణ్య, వయస్సు(49) భార్య అయిన భూక్యాకైకకు భూమి మరియు అప్పులకి సంబంధించిన విషయాలలో గత కొంత కాలంగా గొడవలు జరుగుతున్నాయి. దీంతో భర్త పెట్టే వేధింపులు ఎక్కువయ్యాయి. గత నాలుగు నెలల క్రితం కైక తన భర్తతో గొడవపెట్టుకొని హైదరాబాద్‌కు వెళ్లి తన కొడుకు భూక్యా సురేష్ వద్దనే ఉంటున్నది. అట్టి గొడవలు మనసులో పెట్టుకొని తన భర్తను ఎలాగైనా చంపాలనే ఉద్దేశంతో గత నాలుగు రోజు క్రితం దసరా పండుగ సందర్భంగా కైక మరియు కుమారుడు సురేష్ తండాకు వచ్చారు. ఈమేరకు భార్య భర్తను చంపాలనే ఆలోచనతో కుమారుడితో కలిసి పథకం రూపొందించింది. దీంతో మృతుడు ఉదయం నుండి సాయంత్రం వరకు మేకలు కాసుకొని రాత్రివేళ ఇంటికి చేరి మంచంపై నిద్రపోయాడు. సోమవారం మద్యరాత్రి, తెల్లవారు జామున భూక్యా హర్జగాడ నిద్రలో ఉన్నది చూసుకొని అతని భార్య కైక మరియు కొడుకు భూక్యా సురేష్ తమ ఇంటిలో ఉన్న కత్తి పీట తీసుకొని తలపై పలుమార్లు కొట్టడంతో తీవ్ర రక్తస్రావమై అక్కడికక్కడే మరణించాడు. దీంతో నిందితులు, కత్తి పీట అక్కడే పడేసి పారిపోయినారు. మృతుడి తమ్ముడు భూక్యా సుందర్ పిర్యాదు మేరకు తుంగతుర్తి సీఐ కె. బ్రహమ్మమురారి కేసు నమోదు చేసుకొని శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం తుంగతుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

### శోక సముద్రంలో కుటుంబ సభ్యులు

**చింతపల్లి అక్టోబర్ 24 (మనం న్యూస్):** నాగార్జునసాగర్ హైదరాబాదు రాష్ట్ర ప్రధాన రహదారిపై సోమవారం రాత్రి జరిగిన సంఘటనలో వ్యక్తి దుర్మరణం చెందారు. చింతపల్లి ఎస్సై సతీష్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం....... నల్గొండ జిల్లా కొండమల్లేపల్లి గ్రామానికి చెందిన వీరమల్ల వేణు గోపాల్ (40) ద్విచక్ర వాహనంపై మల్లెపల్లి వైపు వెళ్తుండగా గిద్దలూరు ఆర్టీసీ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు వేగంగా ఢీ కొట్టింది. ఈ సంఘటనలో వేణుగోపాల్ మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు ఒక్కసారిగా శోకసముద్రంలో మునిగిపోయారు. ఇంటికి పెద్ద దిక్కు అకస్మాత్తుగా మృతి చెందడం పట్ల బంధువులు కుటుంబ సభ్యులు తీవ్ర ఆవేదనకు గురయ్యారు. మృతుని భార్య అనిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

**అతి వేగమే ప్రమాదానికి కారణం**

నాగార్జునసాగర్ రాష్ట్ర రహదారిపై వాహనదారులు వేగ నియంత్రణ లేకుండా ప్రయాణం కొనసాగిస్తున్నారు. దీంతోపాటు మాల్ నుంచి నాగార్జునసాగర్ రహదారికి వెళ్లే మార్గమధ్యంలో మూలమలుపులు అధికంగా ఉన్నాయి. మలుపుల వద్ద ఎలాంటి ప్రమాద నివారణ సూచికలు, వేగ నియంత్రికలు ఏర్పాటు చేయకపోవడం వల్ల ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ప్రమాదాలు జరిగినప్పుడే అధికారులు స్పందిస్తున్నారు. ఇప్పటికైనా అధికారుల క్షేత్రస్థాయిలో రోడ్డు మూలమలుపుల వద్ద ప్రమాద నివారణ సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని వాహనదారులు కోరుతున్నారు.

# బాబోయ్ కుక్కలు



**మనం మోత్కూర్:** మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలో మంగళవారం వీధి కుక్కల వీరంగం చేశాయి ఈ సందర్భంగా అంగడి బజారు సుందరయ్యకానికి చెందిన ఎడ్ల గణేష్, కందుకూరి గణేష్,రావుల బక్కమ్మ, సూరారం అనసూయ, ఎడ్ల ఫకీరు, మేడబోయిన లింగ మల్లమ్మ, రాములమ్మలకు కుక్కలు కావడంతో పదిమందికి పైగా తీవ్ర గాయాల పాలయ్యారు దీంతో గాయాల పాలైన వారిని మోత్కూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స నిమిత్తం అక్కడినుండి హైదరాబాదులోని ఫీవర్ ఆస్పత్రికి తరలించినట్లు వైద్య అధికారులు తెలిపారు సోమవారం దసరా పండుగ సందర్భంగా మోత్కూర్ మున్సిపాలిటీలో మేకలు కోళ్లు కోసి వాటి వ్యర్థలను రోడ్లపై పడడంతో వీధి కుక్కలు వాటిని ఆరహించి కనపడిన ప్రజలపై విచ్చలివిడిగా దాడులు చేశాయి మున్సిపల్ అధికారులు దీనికి తోడు కోతుల బెడద చాలా ఎక్కువగా ఉన్న పలుమార్లు ప్రజలు మున్సిపల్ అధికారులకు సమాచారం ఇచ్చిన పట్టించుకోవడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు మున్సిపల్ అధికారులు. ఇకనైనా మున్సిపల్ అధికారులు స్పందించి తక్షణమే కోతులు కుక్కల బెడద నుండి కుక్కల బెడద నుండి తమ ప్రాణాలు రక్షించాలని కోరుతున్నారు

## కాంగ్రెస్ పార్టీ మునుగోడు సీటు సీపీఐకు కేటాయించాలి

### లేనిచో మునుగోడులో సీపీఐ పోటీకీ ఏకగ్రీవంగా తీర్మానం



**నల్లగొండ అక్టోబర్ 24 ( మనం న్యూస్ )** రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పొత్తులో భాగంగా బలమైన పార్టీ క్యాడర్,గతంలో నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించిన సిపిఐకి మునుగోడు సిటు కేటాయించాలని లేదా సొంతంగా పోటీ చేసేందుకు అనుమతి ఇవ్వాలని సిపిఐ జిల్లా కౌన్సిల్ సమావేశం ఏకగ్రీవంగా తీర్మానం చేసింది. సిపిఐ జిల్లా కౌన్సిల్ సమావేశం మంగళవారం జిల్లా పార్టీ కార్యాలయంలో నిర్వహించారు సమావేశానికి జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకట రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై రాష్ట్రంలో జరుగుతున్న రాజకీయ పరిణామాలను వివరించారు. నల్గొండ జిల్లాలో బలమైన ఉద్యమ చరిత్ర ఉన్న మునుగోడు స్థానాన్ని సిపిఐ కేటాయించాలని లేని పక్షంలో సొంతంగా పోటీ చేసేందుకు అనుమతి ఇవ్వాలని జాతీయ,రాష్ట్ర కమిటీలను జిల్లా కౌన్సిల్ సమావేశంలో కోరారు. 2018 ఎన్నికలో కాంగ్రెస్ పార్టీతో పెట్టుకున్నా పొత్తులో ప్రతిసారి మునుగోడు నియోజకవర్గం సిపిఐ కి కేటాయించకపోవడంతో పార్టీ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. సమావేశానికి జిల్లా కార్యవర్గ సభ్యురాలు గిరి రామ అధ్యక్షత వహించగా జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహా రెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శులు పల్లా దేవేందర్ రెడ్డి, లోడంగి శ్రవణ్ కుమార్, కార్యవర్గ సభ్యులు పబ్బు వీరాస్వామి, ఆర్.అంజచారి,బోల్గురి నర్సింహా, టీ వెంకటేశ్వర్లు, నల్పరాజు రామలింగయ్య, గురుజా రామచంద్ర బొడ్డుపల్లి వెంకట్ రమణ పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లోకి భారీగా చేరికలు

## తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు ఖాయం



**నడిగూడెం, అక్టోబర్24(మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు ఖాయమని మండల పార్టీ అధ్యక్షుడు బూత్కూరి వెంకట్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో నడిగూడెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీకి చెందిన 20 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరిన సందర్భంగా వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆనంతరం ఆయన మాట్లాడుతూ హామీలను నెరవేర్చకుండా గత పది సంవత్సరాల నుండి కేసీఆర్ రాష్ట్రాన్ని దోచుకొని దాచుకొని రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారన్నారు. ఉద్యోగాలు లేక నిరుద్యోగులు ఆత్మహత్య చేసుకుంటే కేసీఆర్, కేటీఆర్, హరీష్‌రావు, కవితలు నిమ్మకు నీరుఎత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని రాష్ట్రంలో ఉన్న ఆ నలుగురు తప్ప ఎవరు బాగుపడలేదన్నారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఉత్తమ్ పద్మావతిరెడ్డి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. పార్టీలో చేరిన వారికి పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీతోనే ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. పార్టీలో చేరిన వారిలో గుంజ చిన్న వెంకన్న, గుంజా పెద వెంకన్న, భూపాల్, శ్రీను, మురళి, రామయ్య, గోపి, భరత్, పోతరాజు, సాయి,సూరి, మహేష్, ఉపేందర్ తదితరులు ఉన్నారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు శ్రీను, కార్యదర్శి వేపూరి సుధీర్, సర్పంచ్ నాగలక్ష్మి, మల్లేష్‌యాదవ్, ఎంపీటీసీ గుండు శ్రీను, పందిరి వెంకట్‌రెడ్డి, గ్రామశాఖ నర్సిరెడ్డి, పల్లపు శ్రీను, లింగరాజు, కాసాని వెంకన్న, శ్రీనివాస్‌రెడ్డి, శివకృష్ణ, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ్ సమక్షంలో కాంగ్రెస్‌లో భారీ చేరికలు



**చింతలపాలెం,అక్టోబర్24,మనంన్యూస్:** మండల పరిధిలోని తమ్మారం గ్రామానికి చెందిన 35బీఆర్ఎస్ కుటుంబాలు ఎంపీటీసీ మారుడి సైదమ్మమోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పార్టీలో చేరిన వారందరికి కండువాలు కప్పిన అనంతరం మాట్లాడుతూ.... ఎమ్మెల్యే సైదిరెడ్డి అరాచక విధానాలు నచ్చకే బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని పార్టీలో చేరిన వారందరికి సముచితస్థానం కల్పిస్తానన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ అధికారంలో వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో తమ్మారం మాజీ సర్పంచ్ మల్‌రెడ్డి ఆదిలక్ష్మీవెంకట్‌రెడ్డి, గుజ్జుల వెంకట్‌రెడ్డి, గుజ్జుల శ్రీనివాస్‌రెడ్డి, పాలెం వెంకట్‌రెడ్డి, సాముల గుర్వరెడ్డి, గుజ్జుల ప్రవీణ్‌రెడ్డి, వీరారెడ్డి నాగిరెడ్డి, గోపాల్‌రెడ్డి, అనీల్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, శ్రీను, చంద్రశేఖర్‌రెడ్డి, నరాల కొండారెడ్డి, గుజ్జుల నరేందర్‌రెడ్డి, నందిరెడ్డి, ఇంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా విజయదశమి వేడుకలు



**హుజూర్‌నగర్,అక్టోబర్24,మనంన్యూస్:** దసరా పండుగ ఉత్సవాలను పట్టణ, మండల పరిధిలోని గ్రామాలలో సోమవారం పట్టణంలోని శ్రీవేణు గోపాల సీతారాం చంద్రస్వామి దేవాలయం, కనకదుర్గా దేవాలయం, సరస్వతి దేవాలయం, సాయిబాబాదేవాలయాల్లో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని కనకదుర్గా దేవాలయంలో అమ్మవారినిదుర్గాదేవిగా అలంకరించి భక్తులకు దర్శనం అందింపచేశారు. వేదపండితుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించగా మహిళలు, భక్తులు పెద్ద ఎత్తున అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. శ్రీ వేణుగోపాల సీతరామ చంద్రస్వామి దేవాలయం, సాయిబాబా దేవాలయంలో దసరా పండుగ సందర్భంగా శమీపూజను నిర్వహించగా ఇట్టి పూజా కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు, భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. మండల పరిధిలోని బూరుగడ్డ ఆదివరాహా లక్ష్మీన సింహాస్వామి దేవాలయం, లింగగిరి సీతారామచంద్రస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గెల్లి అర్చనరవి, కౌన్సిలర్స్ గుండా ఫణికుమారి, ఓరుగంటి నాగేశ్వర్ రావు, అట్లూరి మంజూలహరిబాబు, చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి, ఈవో గుజ్జుల కొండారెడ్డి, అర్చకులు ముడుంబై జగన్నాథచార్యులు, రామకృష్ణమాచార్యులు, ఎంవి ప్రసాద్, శ్రీనివాసచార్యులు, ఎంవీఎన్ చార్యులు రవి, రంగ భట్రాచార్యలు , నర్సింహాచార్యులు, భాస్కరాచార్యులు, దామోదర చార్యులు, మనోహారచార్యులు, భక్తులు పాల్గొన్నారు.

బూరుగడ్డలో.. మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ ఆదివరాహ లక్ష్మీనృసింహ వేణుగోపాల స్వామి దేవాలయంలో విజయదశమి పర్వదినం సందర్భంగా నిర్వహించిన దేవిశరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శమీ పూజా కార్యక్రమాన్ని వేధపండితుల ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆలయంలో ఉన్న జమ్మిచెట్టుకు వేదమంత్రాలతో పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీవిజయదుర్గాదేవి అమ్మవారిని భక్తులు దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఈవో ఎంపీ. లక్ష్మణ్‌రావు, ఎంపీపీ గూడెపు శ్రీనివాస్, ఐఎన్‌టీయూసీ రాష్ట్ర కార్యదర్శి యరగాని నాగన్న, ఆలయ కమిటీ చైర్మన్, ధర్మకర్తలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బెజ్జికల్ బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరిక



**అక్టోబర్ 24 మనం న్యూస్:** నాగార్జునసాగర్ నియోజకవర్గం త్రిపురారం మండలం బెజ్జికల్ మాజీ సర్పంచ్ లిటిఆర్ఎస్/బిఆర్ఎస్ నాయకులు ఇండ్ల జానకిరాములులి ని కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన నాగార్జునసాగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి లికుందూరు జై వీర్ రెడ్డిలి ఈ కార్యక్రమంలో త్రిపురారం మండల పార్టీ అధ్యక్షులు ముడిమల్ల బుచ్చి రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు భాస్కర్ నాయక్,త్రిపురారం మండల ఎంపీపీ సలహాదారులు అనుముల శ్రీనివాస్ రెడ్డి,జిల్లా కార్యదర్శి అల్లంపల్లి జానయ్య , జిల్లా నాయకులు అంకతి వెంకట్ రమణ, ఎంపీటీసీ బైరెడ్డి హైమవతి వెంకట్ రెడ్డి , PACS మేరుగు నాగేందర్ ,బెజ్జికల్ గ్రామ పార్టీ అధ్యక్షులు ప్రసాద్,బల్తి రామకృష్ణ ,బల్తి లక్ష్మయ్య,బిట్టు అంజి,తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా దుర్గామాత శోభాయాత్ర

### బాంబీనో పరిశ్రమ ఆద్వర్యంలో ప్రసాద వితరణ



**బీబీనగర్: అక్టోబర్24, (మనం న్యూస్):** దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా తొమ్మిది రోజుల పాటు పూజలందుకున్న దుర్గాదేవిని భక్తులు మంగళవారం సంప్రదాయంగా గంగా ఒడికి సాగనంపారు. మండల కేంద్రతో పాటు రాయరావుపేట, జైనపల్లి, వెంకిర్యాల, ముగ్దంపల్లి, గూడూరు, కొండమడుగు తదితర గ్రామాల్లో నిర్వహించిన శోభయాత్రలో ప్రత్యేక డీజే పాటలు, యువతీ యువకులు ఆటపాటలు, కోలాటాలు, చెక్క భజన ఆకట్టుకున్నాయి. అంతకు ముందు అమ్మవారి చీరెలు, లడ్డు, ఇతర సామగ్రిని వేలం వేయగా భక్తులు పోటీ పడ్డారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో నెలకొల్పిన దుర్గామాత మండపం వద్ద స్థానిక బాంబీనో పరిశ్రమ యాజమాన్యం ఆధ్వర్యంలో ఉచితంగా భక్తులకు ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో మేనేజింగ్ డైరెక్టర్ ఎం. సుబ్రహ్మణ్యం, సీనియర్ మేనేజర్ పీఆర్ రఫీ, ఉత్సవ కమిటీ సభ్యులు, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## జాజిరెడ్డిగూడెం పాఠశాలలో శ్రమదానం



**జాజిరెడ్డిగూడెం, అక్టోబర్24(మనం న్యూస్):** పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో జాజిరెడ్డిగూడెం పాఠశాల నందు శ్రమదాన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ జాజిరెడ్డిగూడెం ప్రాథమిక పాఠశాలలో చెత్తచెదారం ఉన్నందున మరియు ఆకతాయిలు మద్యం తాగి సీసాలు బడిలోనే పగలగొట్టి వేస్తున్నారు. ఊళ్లో యువకులు అందరు కలిసి శ్రమదానం చేసి వాటిని తొలగించారు. పాఠశాలలో మద్యం తాగి సిసాలు వేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో నర్సింగ రమేష్(మైనింగ్ డిపార్ట్‌మెంట్), ఉపాధ్యాయులు బింగి శ్రీశైలం, పగిళ్ల సైదులు, దాసరి సోమయ్య, తాటిపాముల జలేందర్, శీగ నసీర్‌గౌడ్, బింగి కృష్ణమూర్తి, తిరుమలగిరి మున్సిపాలిటి వార్డు అఫీసర్ చింతల వీరయ్య, గండమల్ల ఎల్లయ్య, ఆడెపు లక్ష్మణ్, బూడిద యోగి, కుంభం బన్ని, తాటికొండ సతీష్, నిమ్మల హరికృష్ణ, దొంతుజు నాగరాజు, రింగు నరహరి, సూరు సైదులు, వల్లాల కోటి, పెంటగాని కంట్లం మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందజేసిన బిఆర్ఎస్ నాయకులు



**మునుగోడు అక్టోబర్ 24 (మనం న్యూస్)** మునుగోడు మండలంలోని కొరటికల్ గ్రామంలో శీర్గమల్ల లింగయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న గ్రామ శాఖ అధ్యక్షులు అయితగొని శేఖర్ వారి కుటుంబాన్ని పరిమర్శించి పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ప్రగాఢ సానుభూతి తెలిపారు. 10000 రూ.ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వల్లూరు పద్మ లింగయ్య, సీనియర్ నాయకులు అయితగొని లాల్ బహదూర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మామిళ్ళ వెంకటరెడ్డి, ఉప సర్పంచ్ ఎల్లంకి యాదగిరి, గ్రామ శాఖ ఉపాధ్యక్షుడు శీర్గమల్ల అంజయ్య, వార్డు సభ్యులు శీర్గమల్ల కిషోర్, దండు జయమ్మ వెంకన్న, ఆరెకంటి ఎల్లమ్మ నరసింహ, సీనియర్ నాయకులు శీర్గమల్ల నరసింహ, బోర్ష లింగయ్య, అద్దంకి వెంకన్న, సోషల్ మీడియా మునుగోడు మండల ప్రధాన కార్యదర్శి ఎల్లంకి శ్రీశైలం, కంబల్ల శేఖర్, శిర్గమల్ల యాదయ్య, శిర్గమల్ల రవి, అద్దంకి యాదయ్య, అద్దంకి జగన్, అద్దంకి లింగయ్య, రొమ్ముల శంకర్, దండు మహేష్, రొమ్ముల రవి, రొమ్ముల సైదులు, అద్దంకి సుధర్మ, తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



**గుండాల, అక్టోబర్, 24, 10, 2023 మనం న్యూస్:** గుండాల, మండలంలోని మాసాన్ పెల్లి గ్రామానికి చెందిన సింగారం భోజయ్య అనారోగ్యంతో మృతి చెందగా మంగళవారం రోజున బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మృతిని కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సాయం గా అందజేశారు ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు మద్దుల బాల్రెడ్డి అట్ల రంజిత్ రెడ్డి గోపాల్ దాస్ స్వామి నరేష్ తంగా జనార్ధన్ యాదగిరి రాజు అంజయ్య ఎల్లేష్ సత్తయ్య తదితరులు పాల్గొన్నారు

## ఆపదలో ఉన్న స్నేహితుని కుటుంబానికి అండగా బాల్య మిత్రులు



**కోదాడ,అక్టోబర్ 24మనం న్యూస్:**కోదాడ పట్టణ పరిధిలోని కొమరబండలో ఆపదలో ఉన్న స్నేహితుడి కుటుంబానికి 21,500 రూపాయలు ఆర్థిక సాయం అందజేసి మానవత్వం చాటుకున్న మిత్రులు.కొమరబండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1997-98 బ్యాచ్‌కి చెందిన పూర్వ విద్యార్థులు తమ తోటి స్నేహితుడు షేక్ మజీద్ అకాల మరణం వల్ల,నిరుపేదలైన ఆ కుటుంబాన్ని ఆదుకునేందుకు వారు ముందుకు వచ్చారు.తమకు తోచినంత పోగుచేసి మజీద్ పిల్లల చదువుల ఖర్చుల కోసం భార్యకు 21,500 రూపాయలు నగదు ఆర్థిక సహాయం అందజేసారు.ఈ కార్యక్రమం లో ఉపేందర్,మామిడి రామారావు,దాసరి జయ సూర్య,బత్తుల లింగరాజు,పసుపులేటి అంజిబాబు,కాలతిరిపి కృష్ణ,దేవపంగు ధనమూర్తి, గూడూరు చేన్నారాయుడు,షేక్ జానీ,సం పేట ఉపేందర్,చక్రవర్తి,రన్ హుస్సేన్,కిరణ్,కందుల లక్ష్మయ్య,మద్దెల వెంకన్న,లతీఫ్,ఆతుకూరి నాగలక్ష్మి,మాధురీ,షరీఫ్ పాల్గొన్నారు.

## జాతీయస్థాయి నెట్ బాల్ పోటీలకు సాగర్ విద్యార్థి ఎంపిక



**నాగార్జునసాగర్ అక్టోబర్ 24 మనం న్యూస్** నాగార్జునసాగర్ సెయింట్ జోసెఫ్ హై స్కూల్ విద్యార్థి అంచెలంచెలుగా ఎదిగి నెట్ బాల్ పోటీలలో మంచి ప్రావీణ్యత సాధించి ఈనెల 29 నుండి నవంబర్ 9 వరకు గోవాలో జరుగు 37వ జాతీయస్థాయి నెట్ బాల్ పోటీలకు నాగార్జునసాగర్ పట్టణానికి చెందిన రమావత్ ధనుష్ నాయక్ ఎంపిక అయినట్టు నెట్ బాల్ కోచ్ నల్గొండ జిల్లా నెట్ బాల్ కమిటీ జనరల్ సెక్రటరీ కిరణ్ కుమార్ తెలిపారు. ఈ ఎంపిక పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## ఎంపీ కోమటిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన దుబ్బ అశోక్ సుందర్ దంపతులు



**నల్గొండు అక్టోబర్ 24 (మనం న్యూస్)** నల్లగొండ పట్టణ బిఆర్ఎస్ మహిళ అధ్యక్షురాలు దుబ్బా రూప అశోక్ సుందర్, మన్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ దుబ్బా అశోక్ సుందర్ ఈ రోజు హైదరబాద్ లోని కాంగ్రెస్ పార్టీ స్టార్ క్యాంపెయినర్, ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సమక్షంలో తిరిగి సొంత గూటికి చేరారు.నూతనంగా పార్టీలో చేరిన వారికి ఎంపీ హస్తం కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎంపీ కోమటిరెడ్డి మాట్లాడుతూ పార్టీ శ్రేణులంతా నల్గొండ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి అత్యధిక మెజార్టీ వచ్చే విధంగా పనిచేయాలని కోరారు.కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ స్కీములపై విస్తృత ప్రచారం నిర్వహించాలన్నారు. ఈ కార్యకరంలో మన్సిపాల్ వైస్ ఛైర్మన్ అబ్బగొని రమేష్ గౌడ్,మాజీ ఎంపీటీసీ కోమటిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

# కేఎల్ఎన్ చేరికతో కారుకి బ్రేకు కాంగ్రెస్‌లో జోస్



**కోదాడ,అక్టోబర్ 24మనం న్యూస్:** సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలోని ప్రముఖ న్యాయవాది,జాతీయ కౌండిన్య గౌడ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు, తెలంగాణ మున్సిపల్ కౌన్సిలర్ల అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కేఎల్ఎన్ ప్రసాద్ గౌడ్ ఎంపీ ఉత్తమ కుమార్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి ఆధ్వర్యంలో కోదాడ నియోజకవర్గంలోని వివిధ సంఘాల ముఖ్య అనుచరులు సుమారు 800 మంది సోమవారం కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకొని పార్టీలో చేరడం జరిగింది.ఈ సందర్భంగా ఎంపీ ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతు కేఎల్ఎన్ ప్రసాద్ మాకు చిరకాల స్నేహితుడు,ఎంగ్ అండ్ డైనమిక్ లీడర్,నిబద్ధత నిజాయితీ గల వ్యక్తి అని ఆయన రాకతో కోదాడ మరియు హుజూర్ నగర్ లో కాంగ్రెస్ పార్టీ బలం పెరుగుతుందని అన్నారు. రాబోయే రోజులలో కేఎల్ఎన్ కి మంచి సముచిత స్థానం కల్పిస్తానని ఈ సందర్భంగా తెలిపారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని అన్నారు. కోదాడ నియోజకవర్గం నుండి ఉత్తమ్ పద్మావతి పోటీ చేస్తుందని,50వేల మెజారిటీతో గెలుస్తుందని అన్నారు.ఎంపీ ఉత్తమ్ కుమార్‌రెడ్డికి కేఎల్ఎన్ నిరా కల్లును రుచి చూపించారు. అనంతరం కేఎల్ఎన్ ప్రసాద్ మాట్లాడుతూ ఈ చేరికలు కేవలం నియోజకవర్గం లోని గీత కార్మిక సంఘం మరియు వివిధ సంఘాల ముఖ్య కార్యకర్తలతో చేరడం జరిగింది రాబోయే రోజులలో ప్రతి మండలంలో ప్రతి గ్రామంలో భారీ చేరికలు చేపడతామని ఈ సందర్భంగా తెలిపారు. అనంతరం ఉత్తమ్ దంపతులను గజమాలతో సత్కరించిన కేఎల్ఎన్.ఈ కార్యక్రమంలో వంగవీటి రామారావు,కౌన్సిలర్లు కందుల కోటేశ్వరరావు, గంధం యాదగిరి,షాబుద్దీన్,ఒంటిపులి వెంకటేష్, బషీర్, పార్టీలో చేరిన వారు పాలారం సర్పంచ్ బెల్లంకొండ కిరణ్,అనంతగిరి బిజెపి మండల ప్రధాన కార్యదర్శి మొక్క రమేష్,కోదాడ నియోజక వర్గం టిఆర్ఎస్వి మాజీ అధ్యక్షులు బెల్లంకొండ సతీష్,మాజీ ప్రధాన కార్యదర్శి పోలంపల్లి వీరేందర్ గౌడ్,మాజీ కార్యదర్శి సోమగాని బాలా గౌడ్,30 వ వార్డు మాజీ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బాలేబోయిన శ్రీనివాస్,కాపుగల్లు గౌడ సొసైటీ అధ్యక్షులు కాసాని వీరబాబు,గణపవరం సొసైటీ అధ్యక్షులు కారింగుల వీరయ్య, స్థానిక 12వ బ్లాక్ మహిళా ప్రతినిధులు బొడ్డుపల్లి సుమలత,చెరుకుపల్లి శోభ, గణపవరం, రజక సంఘం ప్రతినిధులు భూమా శ్రీనివాస్, ఉల్లెందులసతీష్,వీరయ్య మరియు కెఎల్ఎన్ యువసేన ప్రతినిధులు కె శ్రావణ్ కుమార్,షేక్ జానీ,రంగా,శివ, గోపి,రవి, తోగరాయి, కాపుగల్లు, లక్ష్మీపురం,సాలార్జంగ్ పేట, ఆకుపాముల, రామసముద్రం, పాలవరం,గుడిబండ,ఖానాపురం, నియోజకవర్గ కౌండిన్య గౌడ సంఘ ప్రతినిధులు, తదితర గ్రామాల నుండి పెద్ద ఎత్తున పార్టీలో చేరినారు.

# ముఖ్యమంత్రి కేసీఆర్ సభకు పెద్ద ఎత్తున ప్రజలు తరలిరావచ్చి సభను విజయవంతం చేయాలి:బొల్లం



**కోదాడ,అక్టోబర్ 24మనం న్యూస్:** ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభకు పెద్ద ఎత్తున ప్రజలు తరలిరావచ్చి సభను విజయవంతం చేయాలని కోదాడ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు.మంగళవారం బిఆర్ఎస్ పార్టీ పట్టణ ముఖ్య నాయకుల మరియు కార్యకర్తల సమావేశాన్ని స్థానిక బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ముఖ్య నాయకులు సమావేశం నిర్వహించినారు. ఈ సమావేశంలో కోదాడ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బొల్లం మల్లయ్య యాదవ్ పాల్గొని మాట్లాడుతూ.. నవంబర్ 30న జరిగే అసెంబ్లీ సాధారణ ఎన్నికల్లో కోదాడ నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి మరియు రాష్ట్రంలో సీఎం కేసీఆర్ సంక్షేమ పథకాలు ప్రతీ ఒక్క ఓటరుకు తెలియజేసి ముఖ్యంగా కోదాడ పట్టణ అన్ని వార్డుల్లోని ప్రజాప్రతినిధులు,బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు ఐక్యంగా పనిచేసి,ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించి ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి ఓటర్ల తో చర్చించి మళ్ళీ కోదాడ గడ్డ పై అత్యధిక మెజారిటీ తో గులాబీ జెండా ఎగురవేసి ముఖ్యమంత్రికి కానుకగా ఇవ్వాలన్నారు. ఈనెల 29న కోదాడ పట్టణంలో నిర్వహించే కోదాడ ప్రజాశీర్వద సభకి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు కార్యకర్తలు పార్టీని కాపాడితే పార్టీ కార్యకర్తలను కాపాడుకుంటుందని అన్నారు.దేశంలో ఎక్కడా లేనివిధంగా సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలు చేపడుతున్నారు.వారి చేతలకు మనమంతా మరింత బలం కావాలని అన్నారు.సీఎం కేసీఆర్ పాలనా దక్షత,ప్రజా రంజక పాలన ముందు స్వార్థ శక్తులు, విపక్షాల కుట్రలు ఫలించవు,వాటిని తిప్పికొట్టాలని అన్నారు.బిఆర్ఎస్ సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలు కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకువెళ్లాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో పట్టణ ప్రజాప్రతినిధులు,వార్డు అధ్యక్షులు,నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కేసీఆర్‌ను కలిసిన ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి



**నల్గొండ అక్టోబర్ 24 (మనం న్యూస్)** ప్రగతి భవన్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు , పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన నల్గొండ జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్, నల్గొండ నియోజకవర్గం ఎన్నికల ఇంఛార్జి నరేందర్ రెడ్డి గారు, నల్గొండ బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి కంచర్ల భూపాల్ రెడ్డి గారు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి చాలా కిషన్ రెడ్డి.ఈ సందర్భంగా సీఎం కెసిఆర్ కి,కేటీఆర్ కి దసరా పండుగ శభాకాంక్షలు తెలియజేసినారు.

## మిర్యాలగూడ కాంగ్రెస్ టికెట్‌ను శంకర్ నాయక్‌కే కేటాయించాలి



**అడవిదేవులపల్లి, అక్టోబర్ 24, (మనం న్యూస్ ):** మిర్యాలగూడ కాంగ్రెస్ పార్టీ టికెట్ ను డిసిసి అధ్యక్షుడు శంకర్ నాయక్ కే కేటాయించాలని బాలాజి తండా కాంగ్రెస్ పార్టీ సీనయర్ నాయకులు నేనవత్ మోతీలాల్ నాయక్ కోరారు.ఈ సందర్భం గా మంగళవారం నాడు బాలాజీ తండాలో అయన మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా మిర్యాలగూడ నియోజకవర్గంలో శంకర్ నాయక్ పార్టీ శ్రేణులకు అందుబాటులో ఉంటూ పార్టీని కాపాడుకుంటూ వస్తున్నాడని అన్నారు.పార్టీ శ్రేణులకు, ప్రజలకు ఏ ఆపద వచ్చిన నేనున్నానంటూ అండగా నిలిచే వ్యక్తి శంకర్ నాయక్ అని పేర్కొన్నారు. అలాంటి వ్యక్తికి మిర్యాలగూడ కాంగ్రెస్ టికెట్ కేటాయిస్తే అత్యధిక మెజార్టీతో గెలుపొంద డం ఖాయమన్నారు. పదవులు ఉన్నా లేకపోయినా నియోజకవర్గంలో అందరినీ కలుపుకొని పోయి పార్టీకి వెన్నుదన్నుగా నిలుస్తున్నాడని అన్నారు. గిరిజన నాయకుడైన శంకర్ నాయక్ కు మిర్యాలగూడ టికెట్ కేటాయిస్తే నియోజకవర్గంలోని గిరిజన ఓట్లతో పాటు అన్ని వర్గాల ఓట్లు కాంగ్రెస్ పార్టీకే పడతాయని పేర్కొన్నారు. టికెట్ ఎవరికి ఇస్తారో తెలియక నియోజక వర్గంలో పార్టీ శ్రేణులతో, వివిధ వర్గాలకు చెందిన ప్రజలు, శంకర్ నాయక్ అభిమానులు ఆందోళనకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఇప్పటికైనా మిర్యాలగూడ నియోజకవర్గ టికెట్ పై స్పష్టత ఇచ్చి డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్ టికెట్ కేటాయిం చాలని కోరారు. నియోజకవర్గం లోని అన్ని గ్రామాలలో శంకర్ నాయక్ ప్రజా సమస్య లపై పూర్తి అవగాహన ఉందని, అన్ని వర్గాల ప్రజలతో సంబంధాలు ఉన్నాయని అన్నారు. దీనిపై పార్టీ అధిష్టానం ఇప్పటికైనా ఆలోచి ంచి నిర్ణయం తీసుకోవాలని కోరారు. శంకర్ నాయక్ కు టికెట్ ఇస్తే మిర్యాలగూ డలో కాంగ్రెస్ పార్టీ అత్యధిక మెజార్టీతో విజయం సాధిస్తుందని పేర్కొన్నారు.

# వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వం...

### ఆదరించి గెలిపించండి... అభివృద్ధి చేసి చూపిస్తా... సంగెం గ్రామంలో గడపగడప కార్యక్రమంలో కుంభం అనిల్ కుమార్ రెడ్డి



**వలిగొండ, అక్టోబర్ 24 (మనం న్యూస్):** రాష్ట్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఈసారి ఆదరించి గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం వలిగొండ మండలం సంగెం గ్రామంలో వందలాది మంది ప్రజలు కార్యకర్తలతో కలిసి అనిల్ కుమార్ రెడ్డి గడపగడప కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా ఆయన గ్రామంలోని రామాలయంలో పూజలు నిర్వహించారు. అదేవిధంగా గ్రామపంచాయతీ వద్ద ఏర్పాటుచేసిన దుర్గామాతను దర్శించుకుని పూజలు చేశారు. అనంతరం ఇంటింటికి తిరుగుతూ సోనియా గాంధీ ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీ పథకాలను ప్రజలకు క్షుణ్ణంగా వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ 10 సంవత్సరాల నుండి అభివృద్ధి చేయకుండా ఎన్నికల రాగానే మళ్లీ ప్రజలను మోసం చేసి అధికారంలోకి రావాలని పగటి కలలు కంటున్నాడని ఇక ఎన్ని ఎత్తులు వేసిన కెసిఆర్ ప్రభుత్వం పతనమవడం ఖాయమని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రంలో బి ఆర్ ఎస్ ప్రభుత్వం అవినీతిలో కూరుకుపోయిందని ఆయన ధ్వజమెత్తారు. కాలేశ్వరం ప్రాజెక్టులో లక్ష కోట్ల అవినీతికి పాల్పడ్డ కల్వకుంట్ల కుటుంబానికి పాత రేయాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో నిరుద్యోగుల జీవితాలతో బి ఆర్ ఎస్ ప్రభుత్వం చెలగాటమాడుతుందని ఆయన ఆరోపించారు. కాగా పేపరు లీకులతో విద్యార్థుల జీవితాలతో ఈ రాష్ట్ర ప్రభుత్వం చెలగాటమాడుతుందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. నిరుద్యోగుల జీవితాలను మంట కలిపిన బి ఆర్ ఎస్ ను ఎన్నికల్లో తరిమికొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, దళితులకు మూడెకరాల భూమి, దళిత బంధు, బీసీ బందు తదితర అన్ని హామీలను తుంగలో తొక్కిన ముఖ్యమంత్రి కేసీఆర్ కు ఈ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని ఆయన కోరారు. రాష్ట్రంలో కొనసాగుతున్న కుటుంబ పాలనకు చరమగీతం పాడాలని అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో కనీసం పోటీ పరీక్షలు కూడా నిర్వహించలేకపోయిన ఈ ప్రభుత్వానికి ముఖ్యంగా యువత తగిన విధంగా బుద్ధి చెప్పాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 6 గ్యారెంటీ పథకాలపై తొలి సంతకం చేయడం జరుగుతుందని ఆయన వివరించారు. అదేవిధంగా సంగెం గ్రామంలో బిఆర్ఎస్ బిజెపి మాజీ అధ్యక్షులతో పాటు మరో 50 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో అనిల్ కుమార్ రెడ్డి తనయుడు కుంభం శ్రీరామ్ రెడ్డి, ఎంపీపీ నూతి రమేష్, జడ్పిటిసి వాకిటి పద్మ అనంతరెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గర్దాస్ బాలయ్య, బద్దం సంజీవరెడ్డి, గుండు దానయ్య గౌడ్, శనిగారపు పాండు, కాసుల వెంకన్న, బత్తిని లింగయ్య, కొండూరు సాయి, తదితరులు పాల్గొన్నారు.

## ఆలేరులో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం

### పిసిసి ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య

### బీర్ల ఐలయ్య సమక్షంలో గౌరాయపల్లి గ్రామం నుండి పెద్ద ఎత్తున కాంగ్రెస్ లోకి చేరిన యువత





**యాదగిరిగుట్ట ,అక్టోబర్ 24 (మనం న్యూస్)** నీళ్లు నిధులు నియామకాల తో పోరాటాలతో ఏర్పడ్డ తెలంగాణలో నీళ్లు నిధులు పేపర్ ప్రకటనకే పరిమితమయ్యాయని నియామకాలు మాత్రం ఎక్కడా జరగలేదని నిరుద్యోగులు అసంతృప్తితో ఉన్నారని యువత కాంగ్రెస్ వైపు చూస్తుందని పీసీసీ ప్రధాన కార్యదర్శి ఆలేరు నియోజకవర్గ ఇన్చార్జి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీర్ల ఐలయ్య అన్నారు..మంగళవారం యదగిరిగుట్ట మండలం గౌరయిపల్లి గ్రామం నుండి సుమారు 200మంది యువకులు, అదేవిధంగా రాజాపేట మండలం పారుపల్లి గ్రామ సీనియర్ బిఆరెస్ పార్టీ నాయకుడు ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీర్ల ఐలయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లోకి చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులు మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో ఆలేరు ఎమ్మెల్యేగా బీర్ల ఐలయ్య గారిని గెలిపించుకుంటామని అన్నారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ దళిత సీఎం, దళితులకు మూడెకరాల భూమి ఇస్తానని చెప్పి మోసం చేశారని మండిపడ్డారు. పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టిస్తానని చెప్పి , ఇప్పుడు గృహలక్ష్మీ పేరుతో మూడు లక్షలు ఇస్తామని ప్రజలను తప్పుద్రోవ పట్టిస్తున్నరని బీర్ల ఐలయ్య అన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగులకు ఉద్యోగలు ఇవ్వని కేసీఆర్ తన కుటుంబంలో మాత్రం అందరికీ పదవులు కట్టబెట్టుకున్నారని అన్నారు ,కాంగ్రెస్ పార్టీలోకి చేరిన వారిలో. భానుచందర్, ఉపేందర్, కృష్ణమూర్తి, నరేష్, రఘు, నరసింగరావు, శ్రీకాంత్, శేఖర్,మల్లేష్,కరుణాకర్,నరేష్,కృష్ణారెడ్డి,శ్రవణ్ కుమార్, భరత్, వెంకటేష్, మధు సాయి,మధు,తదితరులు కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## స్వామివారికి వెండి పళ్లాన్ని అందజేసిన గౌలికర్ శ్యామ్ లాల్




**యాదగిరిగుట్ట ,అక్టోబర్ 24 (మనం న్యూస్)** యాదాద్రి శ్రీలక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయానికి 522 గ్రాముల బరువు గల వెండి పళ్ళాన్ని దేవస్థానం అధికారులకు విరాళంగా అందజేసిన యాదగిరిగుట్ట కి చెందిన గౌలికర్ శ్యామ్ లాల్ . ఈ సందర్భంగా శ్యామ్ లాల్ మాట్లాడుతూ మా ఇలవేల్పు దైవమైన శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారికి మొక్కుకున్న మొక్కును చెల్లించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారి రఘు ఆలయ పండితులు పాల్గొన్నారు.

## టిఎస్ఆర్టీసీ సజ్జనర్‌ను కలిసిన పాండురంగారావు



**చింతపల్లి అక్టోబర్ 24 (మనం న్యూస్):** పిఆర్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు చెల్లం పాండురంగారావు టి ఎస్ ఆర్టిసి ఎండి సర్జనర్‌ను పిఆర్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు చెల్లం పాండురంగారావు మంగళవారం హైదరాబాదులో దసరా పండుగ పురస్కరించుకొని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ...... నేటి సమాజంలో యువకులు స్వచ్ఛందంగా సేవా కార్యక్రమంలో పాల్గొనడం చాలా అభినందనీయం అన్నారు. ఆయన వెంట సోమ వంశీ పాల్గొన్నారు.

## సభ స్థలం పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి



**మునుగోడు అక్టోబర్ 24 (మనం న్యూస్):** ఈనెల 26న మునుగోడు మండల కేంద్రంలో జరిగే ప్రజా ఆశీర్వాద సభ స్థలాన్ని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రతా దృష్ట్యా సభకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్, కల్లుగీత కార్పొరేషన్ చైర్మన్ పల్లె రవి, సోషల్ మీడియా మండల కన్వీనర్ బండారు వెంకన్న, వెంకటేశం, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దుర్గాదేవి శోభాయాత్ర

**చింతపల్లి అక్టోబర్ 24(మనం న్యూస్):** దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాల పురస్కరించుకొని నల్లగొండ జిల్లా చింతపల్లి మండలం ఉమ్మాపురం గ్రామంలో భవాని ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం అత్యంత వైభవంగా శుభ యాత్ర కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ అధ్యక్షుడు అల్వాల వెంకటరమణ ఆధ్వర్యంలో దుర్గాదేవి వద్ద కుంభలి, దుర్గాదేవికి అష్టోత్తర శతనామావళి పూజలు భక్తిశ్రద్ధలతో జరిపారు. అమ్మవారి చీరలు వేలంపాట నిర్వహించారు. విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదం పంపిణీ చేశారు. అనంతరం దుర్గామాతను ప్రత్యేకంగా అలంకరించిన ట్రాక్టర్ పై గ్రామ పురవీధుల గుండా శోబయాత్ర చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, అర్చుకులు కులకర్ణి మంజునాథ్ శర్మ పాల్గొన్నారు.

## సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరిక



**యాదగిరిగుట్ట, అక్టోబర్ 24 (మనం న్యూస్)** యాదగిరిగుట్ట లో పలువురు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు . 10వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ ఆవుల మమత సాయి యాదవ్ ఆధ్వర్యంలో పదో వార్డు అధ్యక్షులు అన్నం దాస్ రమేష్ మరియు గంగసాని నవీన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాములపర్తి సమ్మయ్య తో పాటు మరికొందరు బీఆర్ఎస్ పార్టీలో చేరారు . వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన అనంతరం ఆవుల మమత సాయి మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గంలో గొంగిడి సునీత మహేందర్ రెడ్డి చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారని అన్నారు. కార్యక్రమంలో గౌటి దశరథ గారు పసుపును టి నరేష్ గారు మరియు తదితరుల పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీలో చేరిన నూతన ఓటర్లు



**మనం మోత్కూర్:** బిఆర్ఎస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై మంగళవారం మోత్కూర్ మండలం పాటిమట్ల గ్రామ నూతన ఓటర్లు మండల పార్టీ అధ్యక్షుడు కొన్నబోయిన రమేష్, మదర్ డైరీ డైరెక్టర్ రచ్చ లక్ష్మీనరసింహారెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దండబోయిన మల్లేష్, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు కొండ సోమల్లు,గిరి గాని శ్రీను,గ్రామ శాఖ అధ్యక్షులు బండి రాజు, తదితరులు పాల్గొన్నారు.

## రాఘవాపురం గ్రామంలో కాంగ్రెస్ కార్యకర్తల ఇంటింటి ప్రచారం



**ఆత్మకూర్(ఎం), అక్టోబర్ 24 (మనం న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లాలోని ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల ఐలయ్య పిలుపు మేరకు ఆత్మకూరు మండలంలోని రాఘవాపురం గ్రామంలో గ్రామశాఖా అధ్యక్షుడు సూదగాని శంకరయ్య ఆధ్వర్యంలో మంగళవారం పెద్ద ఎత్తున యూత్ కాంగ్రెస్ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. 6 గ్యారంటీ పథకాలకు సంబంధించి వివరిస్తూ ఈ సారి నియోజకవర్గంలో చేతి గుర్తుకు ఓటు వేసి బీర్ల ఐలయ్యను గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖా అధ్యక్షుడు సుదగాని శంకరయ్య, కాటం నర్సింహా, మూషం సత్యనారాయణ, బంటు నర్సయ్య, కాటం రాములు, యూత్ కాంగ్రెస్ నాయకులు కూరెల్ల మహేష్, వంగాల శ్రవణ్, వంగాల పవన్, సుదగాని రాజేష్, తుమ్మలగుడెం నవీన్, కాటం మధు, ఎర్కల మహేష్, కాటం మల్లేష్, మూశం భరత్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొని విస్తృత ప్రచారం చేశారు.